


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 09 నవంబర్ 2023 | www.navatelangana.com



బోణి కొట్టని బీజేపీ

బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్ దరిదాపులోనికి రానివ్వని గజ్వేల్ ఓటర్లు

- గజ్వేల్ నియోజకవర్గంలో 16సార్లు ఎన్నికలు
- పీడీఎస్ రెండుసార్లు
- కాంగ్రెస్ ఎనిమిదిసార్లు
- టీడీపీ నాలుగుసార్లు
- బీఆర్ఎస్ రెండుసార్లు విజయం
- సీఎంను అందించిన గజ్వేల్ ఓటర్లు

గజ్వేల్ నియోజకవర్గంలో నేటి వరకూ బీజేపీ బోణి కొట్టలేదు. ఈ నియోజకవర్గంలో 16సార్లు ఎన్నికలు నిర్వహించారు. పీడీఎస్ రెండుసార్లు, కాంగ్రెస్ ఎనిమిదిసార్లు, టీడీపీ నాలుగుసార్లు, బీఆర్ఎస్ రెండుసార్లు విజయం సాధించారు. రాష్ట్రానికి సీఎంను అందించిన ఘనత గజ్వేల్ ఓటర్లకు దక్కింది. ఇక్కడ బీజేపీ అభ్యర్థులను డిపాజిట్ దరిదాపులోనికి రానివ్వలేదు.

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు అన్ని పార్టీలను ఆదరించారు. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు పోటీ చేసిన కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థులను గజ్వేల్ ప్రజలు గెలిపించి శాసన సభకు పంపారు. గజ్వేల్ ప్రజలు ఆదరించి గెలిపించిన శాసనసభ్యులు ఎప్పుడూ అధికారపక్షం ఉండటం ఆనవాతీగా వస్తోంది. 1952 నుంచి 2018 వరకు ఇక్కడి ప్రజలు ఇచ్చిన తీర్పులన్నీ చైతన్యవంతానికి నిదర్శనంగా నిలబడ్డాయి. మంత్రులను అందించడమే కాకుండా రాష్ట్ర ఆవిర్భావానికి తోడ్పాటు అందించిన గజ్వేల్ తెలంగాణ రాష్ట్ర ముఖ చిత్రంలో స్థానాన్ని దక్కించుకుంది. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిని గజ్వేల్ ప్రజలు ఎన్నుకుని శాసనసభకు చంద్రశేఖర్‌రావును పంపారు. రెండుసార్లు ఆయనను ముఖ్యమంత్రి చేసిన ఘనత కూడా గజ్వేల్ ప్రజలదే. 1985 వరకు అనేకమంది శాసనసభ్యులు గెలుపొందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంత్రి వర్గంలో చోటు దక్కలేదు. 1989లో జెట్టి గీతారెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ చేసి విజయం సాధించి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మంత్రివర్గంలో పర్యటక శాఖ మంత్రిగా చోటు దక్కించుకున్నారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులు ఎవ్వరూ మంత్రి కాలేకపోయారు. 2004లో మంత్రి గీతారెడ్డి మళ్లీ గజ్వేల్ 2లో...

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదన్నారు. పూర్తి అవగాహనతో ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారి పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణలో భాగంగా చేయాల్సిన ఆయా పనులపై పూర్తి అవగాహన



ఉండాలని, ఈ వీ ఎం ల నిర్వహణపై , బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ తదితరాలపై అవగాహన ఉండాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నోడల్ అధికారులు, డిఆర్ఓ నగేష్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఒక్కటైన తెలంగాణ ద్రోహులు

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ -గజ్వేల్

ప్రస్తుత ఎన్నికల్లో తెలంగాణ ద్రోహులు అంతా ఏకమవుతున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్‌లో నామినేషన్ వేసేందుకు వస్తున్నందున హెలిప్యాడ్ స్థలాన్ని స్థానిక నేతలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తులు కాంగ్రెస్, బీజేపీ రూపంలో తెలంగాణ మీద దాడి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్



శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూమిరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్ తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

2లో...



ఎలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన సీపీ

- నేడు గజ్వేల్‌లో నామినేషన్ దాఖలు చేయనున్న కేసీఆర్

2లో...



జహీరాబాద్‌లో భారీ వర్షం

- నేలకొరిగిన చెట్లు

2లో...



కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

నవ తెలంగాణ నర్సాపూర్

స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కౌడిపల్లి తహసీల్దార్ ఆంజనేయులు. ఆర్ఐ ఫైజల్ మహమ్మద్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఎలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన సీపీ శ్వేత

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలు చేసేందుకు గురువారం గజ్వేల్ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలిప్యాడ్ స్థలాన్ని సిద్దిపేట సీపీ శ్వేత బుధవారం పరిశీలించారు. గజ్వేల్ ఐఓసీలో నామినేషన్ దాఖలు చేసేందుకు వస్తున్న సీఎం కేసీఆర్ హెలికాప్టర్ ల్యాండింగ్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఐఓసీ బిల్డింగ్ వెనకాల ఉన్న గ్రౌండ్లో హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం నేలను సారవంతంగా చేస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీకేర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి మడత రమేష్ కు సి పి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రౌండ్ మొత్తం పోలీస్ ఆధీనంలోకి తీసుకున్నారు. డాగ్ స్క్వేర్ తో గ్రౌండ్ అంతా తనిఖీ నిర్వహించారు. నేడు సీఎం కేసీఆర్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది,నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బూరుగుపల్లి సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి, ఉడెం కృష్ణారెడ్డి, దుంబాల కిషన్ రెడ్డి, నవాజ్ మీరా పాల్గొన్నారు

జహీరాబాద్‌లో భారీ వర్షం

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్‌లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురియడంతో ఝురాసంగం వెళ్లే రోడ్డుపై భారీ చెట్లు పడిపోయాయి. వైర్లు తెగిపోవడంతో అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ద్విచక్ర వాహనదారుడిపై చెట్టు కొమ్మలు పడటంతో అతనికి గాయాలయ్యాయి. ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసు కట్టర్ల సహాయంతో చెట్లను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఒకేసారి వర్షం కురియడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు.

14 నుంచి 16 శాతం తేమ ఉండాలి

నవతెలంగాణ- చేగుంట

రైతులు పండించిన వరి ధాన్యం 14 నుంచి 16 శాతం వరకు తేమ శాతం ఉండాలని అడిషనల్ డీఆర్‌డీఓ భీమయ్య అన్నారు. చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం డీపీఎం మోహన్, ఏపీఎం లక్ష్మి నరసమ్మతో కలిసి పరిశీలించారు. అనంతరం సంచులలో ఉన్న వరి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటను దళారుల చేతులో పెట్టి మోసపోవద్దన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, సీసీ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ మనందరి బాధ్యత



నవతెలంగాణ-రాయపోల్

మహిళల రక్షణ మనందరి బాధ్యత అని ఎస్ఐ రఘుపతి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం కేజీబీవీ పాఠశాలలో మహిళల భద్రత, చట్టాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సుగంధ లత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలి



3నవతెలంగాణ-బెజ్జంకి

గుగ్గిల్ల గ్రామ శివారులో నిర్వహించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్ర మ నిర్మాణాన్ని రద్దు చేయా లని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం మండ ల పరిధిలోని గుగ్గిల్ల గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద పాలకవర్గ సభ్యుల ఏకపక్ష తీర్మానాన్ని వ్యతిరే కిస్తూ గ్రామ ప్రజలు అందోళన చేపట్టారు. గ్రామ సభ నిర్వహిం చకుండా పంచాయతీ పాలకవర్గ సభ్యులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం కోసం ఏకపక్షంగా పంచాయతీ తీర్మానం చేయడం సరైందికాదని తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున అందోళన చేశారు. పరిశ్రమ నిర్మాణం చేపడితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని గ్రామస్తులు హెచ్చరించారు.

గజ్వేల్‌లో.. బోణి కొట్టని బీజేపీ

నుంచి గెలుపొంది వైయస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. తర్వాత పది సంవత్సరాలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో నేరుగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును గెలిపించి ముఖ్యమంత్రి చేసిన ఘనత గజ్వేల్ ప్రజలకు దక్కింది. వరుసగా రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. 1952 నుంచి 1962 వరకు జనరల్ స్థానంలో రెండు పర్యాయాలు కొనసాగింది. 1962 నుంచి 2004 వరకు ఎస్సీ రిజర్వేషన్ స్థానంగా కొనసాగింది. ఇక్కడ ఎస్సి సామాజిక వర్గానికి చెందిన నేతలు నాయకత్వం పెద్దగా లేకపోవడంతో ఎక్కువ మంది స్థానికేతరులే ఎన్నిక అవుతూ వచ్చారు. గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన గజ్వేల్ సైదయ్య కొండపాక మండలం ఎర్రవలికి చెందిన అల్లం సాయిలు స్థానికులుగా పోటీ చేసి విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాజకీయ సమీకరణలు మారాయి. కాంగ్రెస్, టీడీపీ అగ్రకులాల ఆధిపత్యంతో స్థానికేతురులు కాంగ్రెస్ నుంచి గీతారెడ్డి రెండుసార్లు, తెలుగుదేశం పార్టీ నుంచి బెజ్జం సంజీవరావు రెండుసార్లు, డాక్టర్ విజయ రామారావు ఒకసారి ఎమ్మెల్యేగా కొనసాగారు. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా 2009లో గజ్వేల్ జనరల్‌గా మారింది. ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ పోటీ చేయగా ఇందులో కాంగ్రెస్ గెలిచింది. ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కూడా పోటీ చేసి డిపాజిట్లు దక్కించుకోలేకపోయారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులకు అవకాశం వచ్చి కాంగ్రెస్ నుంచి తూముకుంట నర్సారెడ్డి విజయం సాధించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో సెంటిమెంటుతో గజ్వేల్ నియోజకవర్గం నుంచి 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. కాంగ్రెస్, టీడీపీలకు గజ్వేల్ అసెంబ్లీ స్థానం కంచుకోటగా ఉంది. కేసీఆర్ గజ్వేల్‌కు రావడంతో పాత రాజకీయాలను ఒకసారి వెనుకకు నెట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ 2014 తొలి ఎన్నికల్లో బరిలో దిగి 86,372 ఓట్లు సాధించి 19,218 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రత్యేక రాష్ట్రం తొలి ముఖ్యమంత్రిగా రికార్డ్ సాధించారు. దీంతో గజ్వేల్ సరికొత్త రికార్డు నమోదు చేసుకుంది. 2018లో రెండోసారి సీఎం కేసీఆర్ పోటీ చేసి 1,25,444 ఓట్లు దక్కించుకొని 58,290 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి రెండోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అయ్యారు.

గజ్వేల్ నియోజకవర్గంలో 16సార్లు ఎన్నికలు జరిగాయి. పీడీఎస్ రెండుసార్లు, కాంగ్రెస్ 8సార్లు, టీడీపీ నాలుగుసార్లు, బీఆర్ఎస్ రెండుసార్లు విజయం సాధించాయి. 1952 నుంచి 1989 వరకు గెలిచిన అభ్యర్థులందరూ రెండు వేల పైచిలక మెజార్టీతో గెలిచారు. తొలిసారి 1994లో టీడీపీ అభ్యర్థి డాక్టర్ విజయరామరావు 19 వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించారు. 2004లో మంత్రి గీతారెడ్డి 27 వేల మెజార్టీతో గెలుపొందారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి 7 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. 2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ 19 వేలమెజార్టీతో గెలుపొందారు. 2018లో రెండవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ 58,238 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇదిలా ఉండగా 2009, 2014, 2018 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మూడువేల ఓట్లు దాటలేకపోయింది. డిపాజిట్లు గల్లంతయ్యాయి. బీజేపీ మినహా అన్ని పార్టీలను గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు ఆదరించారు.

ప్రజా ఆశీర్వాదం కోసం మరోసారి

నేడు నామినేషన్ వేయనున్న మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట



సీఎం కేసీఆర్ తర్వాత సిద్దిపేట శాసన సభ స్థానానికి 2004 అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి 24827 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆరుసార్లు అద్భుత విజయాలను సాధిస్తూ ఏడోసారి సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి ప్రజా ఆశీర్వాదం కోసం గురువారం నామినేషన్ వేయనున్నారు మంత్రి హరీశ్‌రావు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిపై 58935 ఓట్లతో రికార్డు స్థాయి మెజార్టీతో గెలుపొందాడు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 64014 ఓట్లలతో గెలిచాడు. 2010 మొదట్లో యు.పి.ఎ ప్రభుత్వం 2009 డిసెంబరు 9 లో ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకియ నిర్ణయాన్ని వెనుకకు తీసుకున్నందున నిరసనగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాడు. 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో 95858 ఓట్లతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొంది 2009 లో వై.యస్.రాజశేఖరరెడ్డి పులివెందుల నియోజక వర్గంలో సాధించిన 68,681 ఓట్ల రికార్డును తిరగరాశారు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి 93328 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి, ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో నీటి పారుదల, మార్కెటింగ్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. 2018 లో అసెంబ్లీకి జరిగిన ముందస్తు ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి 1,18,699 ఓట్లతో రికార్డు మెజార్టీతో విజయం సాధించి, 2019 సెప్టెంబర్ 8న ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. హరీష్ రావుకు ఆరోగ్యశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం 2021, నవంబరు 9న బాధ్యతలు చేపట్టారు. 2023 లో జరిగే ఎన్నికల కు సిద్దిపేట అభ్యర్థి గా ఆగస్టు 21న మరోసారి ప్రకటించారు... గురువారం ఉదయం 11:30 తరవాత నామినేషన్ వేయనున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

ఐదేళ్ల పాటు సిద్దిపేట అభివృద్ధిపై మీ ముందు పరీక్ష రాసిన. మార్కులు వేసే నిర్ణ యం మీ పైనే ఉందని మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గాడిపల్లి అరుణ రెడ్డి మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు ఎవరు వస్తారు, ఎన్నికలు లేనప్పుడు ఎల్లప్పుడూ ఎవరు ఉంటారు అనేది అలోచించుకొండన్నారు. బీజేపీ అసెంబ్లీ మహిళ మోర్చా కన్వీనర్ బండి సుగుణ, జిల్లా నాయకులు కనకమ్మ, ఇంద్ర, యాదమ్మ చేరారు.

హబ్సిపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

బీఆర్ఎస్ దుబ్బాక రూరల్ ఇంచార్జ్ యెల్లు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటిసి కడ్తాల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అస్క రవి,హబ్సిపూర్ సర్పంచ్ అస్క శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి రాజలింగం గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రామ్ చంద్రారెడ్డి, యూత్ అధ్యక్షులు సాగర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సతీష్ పాల్గొన్నారు.

ఇప్పలగూడెంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మర్కుక్

ప్రతి గడప గడపకు బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాయని మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెలన్నీ పచ్చదనంతో పరిడమిల్లుతున్నయన్నారు. త్రాగునీరు, సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజు,జగదేపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, మండల యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, సర్పంచులు భాస్కర్, అయా శాఖల డైరెక్టర్లు రాందాస్, సంతోష్ రెడ్డి, ప్రవీణ్ చారి, ఆయా గ్రామాల సర్పంచులు బాస్కర్, బీఆర్ఎస్ నాయకులు, పుట్ట నర్సింలు, రాజేశం, గ్రామ బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, దర్మారెడ్డి, చంద్రారెడ్డి, ర్యాకం స్వామి, మల్లేశం తదితరులున్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మందు సీసాకు రూ.300 చేస్తుంది

నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.3 వేలు పింఛన్ చేసి మందు సీసాకు రూ.300 చేస్తుందని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆరోపించారు. బుధవారం మండలంలోని వెంకట్రావుపేట, చందాపూర్, రాంపూర్, లింగంపేట గ్రామాలలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు. తుక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం, జిల్లా కార్యదర్శి విభీషన్ రెడ్డి, సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఎంపీటీసీ కంకణాల నర్సింలు, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు లచ్చోల్ల రమేష్, లచ్చోల్ల పోచయ్య, శేరుపల్లి అనిత యాద గిరి, లింగ్గోల్ల ఎల్లవ్వ కనకయ్య, మండల ఉపాధ్యక్షులు స్వామి రెడ్డి, నర్సింహారెడ్డి, చంద్ర శేఖర్ గౌడ్, పరమేష్, నరేందర్, భూత్ అధ్యక్షులు లచ్చోల్ల గణేష్, పార్టీ సీనియర్ నాయకులు అప్పనపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

నియోజకవర్గంలో కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఏఎంసి వైస్ చైర్మన్ పండారీ రాజ లక్ష్మణ్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ మేనిఫెస్టోను, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తీపిరెడ్డి మహేష్ రెడ్డి, కోమటి రెడ్డి రజనీకాంత్ రెడ్డి లతో కలిసి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుర్రాల కుమార్, మండల రవీందర్, కరుణాకర్ తదితరులున్నారు.

ఆరు గ్యారంటీలతో భరోసా

నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో రాష్ట్ర ప్రజలందరికి భరోసాను కలిగిస్తాయని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లోని కాంగ్రెస్ శ్రేణులు మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణకు ఓటేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హెక్సాగన్‌తో భాగస్వామ్యం



నవతెలంగాణ-కంది

ఐఐటీ హైదరాబాద్ ఐటీఐసీ ఇంక్యుబేటర్ ప్రెసిషన్ సెంటర్ మెట్రాలజీ ల్యాబ్‌ను స్థాపించడానికి హెక్సాగన్ కేపబిలిటీ సెంటర్ ఇండియాతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిందని ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి అన్నారు. బుధవారం ఐఐటీ హైదరాబాద్ ఐటీఐసీ ఇంక్యుబేటర్ ప్రెసిషన్ సెంటర్ మెట్రాలజీ ల్యాబ్‌ను ప్రారంభించడానికి ఒప్పందం జరిగింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లకు వారి ఆలోచనలను ల్యాబ్ నుంచి మార్కెట్‌కు తీసుకెళ్లడానికి అవసరమైన సౌకర్యాలను అందించడం ఐఐటీహెచ్ ఉద్దేశమన్నారు. ఐటీఐసీ అనేది ఐఐటీ హైదరాబాడ్ ఆధ్వర్యంలో ఒక టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్, డీఎస్‌టీ మద్దతుతో ఉందన్నారు. ఐటీఐసీ సాంకేతిక రంగంలో వర్ధమాన వ్యాపార వేత్తలకు సహాయపడుతుందన్నారు. హెక్సాగన్ ఆర్ అండ్ డీ సెంటర్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నవనీత్ మిశ్రా మాట్లాడుతూ భారత్ హార్డ్‌వేర్ తయారీలో అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను కల్గి ఉందన్నారు. ఇంజనీర్ల ఆలోచనలను పరిక్షించడానికి, ప్రోటోటైప్ వేగంగా చేయడానికి, మెరుగైన తనిఖీలు చేయడానికి స్మార్ట్ మార్గాలు అవసరమన్నారు. ల్యాబ్‌తో సాంకేతికత, నైపుణ్యంతో అభిరుచికి శక్తినిస్తాయన్నారు. ఇంజనీర్లు అత్యాధునిక సాంకేతికతలు, పరికరాలు, పద్దతులకు సులువుగా ప్రాప్యతను పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ స్థాయి నాణ్యతతో మార్కెట్‌కి వేగంగా ఉండే ఉత్పత్తులను నిర్మిస్తారన్నారు. ఐటీఐసీ, ఐఐటీ హైదరాబాద్‌తో హెక్సాగన్ భాగస్వామ్యం పర్యావరణ వ్యవస్థలో విస్తృత ప్రభావం చూపుతుందన్నారు.

నస్కల్ గ్రామంలో కల్తీకల్లు

మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ
డైజోఫామ్, క్లోరోఫామ్ లాంటి రసాయనాలతో కల్తి కల్లు తయారీ
కల్తీ కల్లు అరికట్టాలని పలువురు వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛమైన కల్లును ప్రజలకు అందించాలని ఈత మొక్కలను గ్రామాలలోని గౌడ కులస్తులకు అందజేశారు. ప్రతి సంవత్సరం హరితహారంలో భాగంగా ఈత వనాలు నాటాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్నది. కానీ అవేమీ పట్టించుకోకుండా స్వచ్ఛమైన కల్లును ప్రజలకు అందించకుండా కల్తీ కల్లు కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చిన రీతిలో దాదాపు 40 లక్షల నుంచి టెండర్ వేస్తూ దుకాణాలను దక్కించుకుంతున్నారు. రసాయన పదార్థాలను కలుపుతూ ప్రజలకు చేరవేస్తున్నారు. డైజోఫాం, క్లోరోఫామ్, లాంటి రసాయన పదార్థాలతో కల్తీ కల్లు తయారు చేస్తూ గ్రామాలలోని అమాయక ప్రజలకు నిత్యం మత్తులోనే ముంచుతున్నారు. టెండర్‌లో వేలం వేసిన డబ్బులు రాబట్టాలనే ఉద్దేశంతో డైజోఫాం, క్లోరోఫామ్ లాంటి రసాయన పదార్థాలను కలుపుతున్నారు. కల్తీ కల్లు సేవించిన ప్రజలు రోగాల బారిన పడి గుండె, కాలేయం, మెదడు, ఊపిరితిత్తుల లాంటి అవయవాలు పూర్తిగా దెబ్బతింటాయని వైద్యులు చెప్తున్నారు. మత్తు కలిపిన కల్తీ కల్లుకు అలవాటు పడిన ప్రజలు అది ఒకరోజు సేవించకుంటే పిచ్చిపిచ్చిగా మానసికంగా ప్రవర్తిస్తున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ



మునిగి తేలుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్లోరోఫాం మత్తు కల్లు వలన మనిషికి ఫిట్స్ వస్తాయని డాక్టర్లు చెబుతున్నారు. ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని రసాయన పదార్థాలు ఎవరు కలిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కల్తీకల్లును అరికట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ-నర్సాపూర్

చెక్ పోస్టల వద్ద ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి బలగాలు అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కేంద్ర బలగాలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సాధారణ ఎన్నికల కోడ్ లో భాగంగా బుధవారం నర్సాపూర్ హైదరాబాద్ మార్గంలో గల మల్లన్న దేవాలయ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును పరిశీలించి కేంద్ర బలగాలకు పలు సూచనలు చేశారు. చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలతో నిఘా పెట్టి 24 గంటలు పనిచేయాలని ఆదేశించారు. ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన టీంలు మెరుగైన పనితీరును కనబర్చిలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాస్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

లక్ష మెజార్టితో కేసీఆర్‌ను గెలిపించుకుంటాం



తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అలాంటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజారిటీతో గెలిపించుకోవాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్‌చారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. ఈ ప్రచారంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్,శ్రీదరచారి, వెంకటేష్, నాయకులు రఘుపతి, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

హలో మాదిగ ఛలో హైదరాబాద్



నవతెలంగాణ-టేక్మాల్

హలో మాదిగ, నవంబర్ 11న ఛలో హైదరాబాద్ అనే నినాదంతో చేపట్టిన కార్యదక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రమైన టేక్మాల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఆయన మాట్లాడుతూ నవంబర్ 11న ప్రధానమంత్రి మోడీ వచ్చి మన సమస్యలు విని అనుకూలంగా ప్రకటన చేయనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి, సంజీవులు, కొండ భాగ్య రాజు, అశోక్, తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయి



నవతెలంగాణ-వెల్దుర్తి

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో పేదలకు భరోసాగా నిలుస్తున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మంగళపర్తి, యశ్వంతరావు పేట్, యశ్వంతరావు పేట తండా, జలాల్పూర్, జలాల్పూర్ తాండ, దామరంచ, అక్కమ్మపల్లి, ధర్మారం అందుగులపల్లి, మహమ్మద్ నగర్ తండా, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. నియంత రాజకీయాలకు స్వస్తి చెప్పి మంచి నాయకుడు ఈటెల రాజేందర్‌ను గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఇతర పార్టీలకు చెందిన కొక్కొండ సత్యనారాయణ, భాస్కర్‌యాదవ్‌లు నత్తి మల్లేష్‌ముదిరాజ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరెందర్‌చారి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌గౌడ్, కృష్ణ, నరేష్‌గౌడ్, నాగరాజు, గ్రామ వార్డు సభ్యులు వెంకట్, సాయి, శ్రీను, నర్సింలు, ముల శ్రీశైలం, రొడ్డ భిక్షపతి, సాదు వెంకటేష్, సాదు సుధాకర్, నర్సింహ, రాజు, సాయి, శ్రీను, పవన్‌రాజ్, బాబు, మహెందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి కులస్థులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి

రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి బాలకృష్ణ

నవతెలంగాణ-కౌడిపల్లి

రాష్ట్రంలో ఉన్న కుమ్మరి కులాస్థులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని కుమ్మరి కులాల రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి బాలకృష్ణ, నర్సాపూర్ కౌన్సిలర్ నగేష్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని శ్రీ తుంకి నల్ల పోచమ్మ ఆలయం వద్ద నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి కులాల రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటివరకు మన కుల వృత్తిలో మనం మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కంప్యూటర్ యుగంలో మనం కూడా మారాలని రాజకీయంగా ఆర్థికంగా ముందుకు వెళ్లి ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ప్రస్తుత ఎన్నికల్లో ఓటు అనేది చాలా కీలకమని ఆలోచించి మన కులాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసే నాయకులకే మనం మద్దతు



తెలపాలన్నారు. ప్లాస్టిక్, స్టీల్ వచ్చి మన ఉపాధి కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయి పట్టణాలకు వలస వెళ్లి కంపెనీలలో పనులు చేసుకుంటున్నారన్నారు. ప్రతి ఎన్నికల్లో మనము పోటీచేస్తేనే గుర్తింపు వస్తుందని తెలిపారు. కుమ్మరులకు రాజకీయ భవిష్యత్తు కల్పించే పార్టీలకే మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి శంకరయ్య ప్రధాన కార్యదర్శి సురేందర్, ఉపాధ్యక్షుడు బాలేష్, ప్రధాన కార్యదర్శి గంగయ్య శ్రీకాంత్, గణేష్, నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

మండల మాజీ విద్యాధికారి మృతి

నవ తెలంగాణ-చేగుంట



చేగుంట మండల మాజీ విద్యాధికారి తారక విఠల్ వారి స్వగ్రామం చిన్న శంకరం పేటలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విఠల్ మృతి పట్ల తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, రాష్ట్ర నాయకులు ఆర్ వి రామారావు, దుబాషి భాస్కర్, మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డు ఎల్లం, చల్లా లక్ష్మణ్, తపస్ జిల్లా నాయకులు చక్రవర్తి, సురేందర్, ప్రభాకర్ చేగుంట, నార్సింగి, మసాయి పేట మండలల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, బాల్ శెట్టి రేఖా, మల్లేశం, భాస్కర్ రెడ్డి, రంగా రెడ్డి, సంతోష్ కుమార్ సంతాపం ప్రకటించారు.

ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయం

నవతెలంగాణ-చేగుంట

దుబ్బాకలో ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. మండలంలోని కర్నాల్ పల్లి గ్రామంలో బుధవారం గులాబీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రైతులకు ఉచిత కరెంట్, ప్రభుత్వంలోకి రాగానే రైతుబంధును రెట్టింపు చేస్తామన్నారు. ఈ నెల 9న దుబ్బాకలో నామినేషన్ దాఖలు చేస్తున్నామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి నరసింహారెడ్డి, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, స్థానిక సర్పంచ్ సంతోష్ రెడ్డి, పి ఎస్ ఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, సర్పంచులు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, తిరుమల నర్సింలు, కుమ్మరి శీను, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే సంక్షేమ పథకాలు

మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-హవెలిఘనపూర్

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే సంక్షేమ పథకాల అమలు అవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీలో 20 ఏళ్లు పనిచేసినా గుర్తింపు పొందకపోవడంతో కలత చెంది బీఆర్ఎస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మ దేవేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల



ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకుడు మేకల సాయిలు, ఉప సర్పంచ్ మోహన్ గౌడ్, నాయకులు వార్డు మెంబర్ శేఖర్, రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి, పోచయ్య, కిష్టయ్య, శ్రీనివాస్, కిరణ్ గౌడ్, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజిరెడ్డి నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చిలిపిచేడ్

నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి బుధవారం నర్సాపూర్‌లో నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని ఆ పార్టీ నాయకులు, నాయకులు భారీ ఎత్తున తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు నర్సాపూర్ పట్టణానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ మండలం నుంచి1500 మంది కార్యకర్తలతో తరలివెల్లామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ మండల ఉపాధ్యక్షుడు పండరి, సోమక్కపెట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, శంకర్ రెడ్డి, తార విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శశికాంత్, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, గంగారం ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తిరగి మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటేనే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని తూప్రాన్ మండల ఎన్నికల ఇంచార్జ్ విద్యాసాగర్, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం తూప్రాన్ మండలంలోని మల్కాపూర్‌లో మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ గతంలో ఉన్న ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నె హమాదేవి, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మండల పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కావేరిగారి భగవాన్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణగౌడ్, ఎంపీటీసి సంతోష్‌రెడ్డి, రాజురెడ్డి, గడ్డి వెంకటేష్‌యాదవ్, ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-నర్సాపూర్

త్వరలో జరిగే ఎన్నికల్లో నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిట సునీత లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భోగశేఖర్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్. కొండాపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి గడపగడపకు వెళ్లి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, సర్పంచులు జితేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సురేష్ గౌడ్ నాయకులు సుధాకర్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, మానయ్య, జగపతి, మురళి, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



పదేళ్లల్లో పన్నెండు కార్యాలయాల తరలింపు

- ప్రచారంలో మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-మెదక్

బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పదేళ్ల అధికారమిస్తే మంత్రి పదవిలో హరీశ్‌రావు మెదక్ నుంచి పన్నెండు కార్యాలయాలను సిద్దిపేటకు తరలించుకుపోయారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు ఆరోపించారు. బుధవారం మెదక్ మండల పరిధిలోని రాజ్ పల్లి, తిమ్మక్కపల్లి, బాలానగర్, మక్తభూపతి పూర్, తిమ్మానగర్, రాయిన్ పల్లి, పాతూర్ తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ.. మెదక్ మండలంలో దేవేందర్ రెడ్డి, లావణ్యరెడ్డి పెత్తనం ఏంటని ప్రశ్నించారు. వెంట తిరిగే వాళ్ళకు దళిత బంధు, బీసీ బంధు ఇచ్చి మిగితా వారిని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అన్ని వర్గాలకు అన్యాయం చేసిందని, ఇప్పటి వరకు రేషన్ కార్డులు, వితంతువులకు పింఛన్లు ఇచ్చిన పాపాన పోలేదనన్నారు. రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పి మాట తప్పి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన నిరంకుశ పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ కు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత శ్రీనివాస్ చౌదరి, మండల అధ్యక్షుడు శంకర్, యూత్ అధ్యక్షుడు రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్, సర్పంచ్ జానకీరాం రెడ్డి, ఎంపీటీసీలు శ్రీహరి, ప్రభాకర్, నాయకులు నాగరాజు, కృష్ణ, రాఘవరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో ఒకే రోజు ఐదు నామినేషన్లు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి బుధవారం ఒక్కరోజే ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థిగా భూపాల్‌రెడ్డి రెండు సెట్లు, కాంగ్రెస్ అభ్యర్థిగా సురేష్ కుమార్ షెట్కర్, స్వతంత్ర అభ్యర్థిగా విట్టల్, బీఎస్పీ అభ్యర్థిగా అల్లావుద్దీన్‌లు ఒక్కో సెట్ నామినేషన్ వేశారు. దాంతో బుధవారం మొత్తంగా 5 సెట్ల నామినేషన్లు జరిగినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంలు అన్నారు. జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలోని సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నంగునూరు మండలంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి హరీష్‌రావుకు గతంలో కంటే ఎక్కువ మెజారిటీ రావాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 100 ఓట్ల ఇంచార్జ్‌లు నవసిద్దిపేట బుక్కులు పంపిణీ చేస్తూ బీఆర్ఎస్‌కే ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

దుంపలపల్లిలో హోరెత్తిన బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ మున్సిపల్ ఇంచార్జ్ గుండు భూపేష్ ఆధ్వర్యంలో బుధవారం దుబ్బాక పుర పాలిక పరిధిలోని దుంపలపల్లి 4, 5 వార్డుల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్ ,కౌన్సిలర్లుశ్రీనివాస్,పులిగారి కల్పన, ఆస సులోచన,ఆస యాదగిరి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పరిశీలకునిగా రఫత్ ఎంపిక

నవతెలంగాణ-చేర్యాల



మహబూబ్‌నగర్‌లో ఈనెల 10 నుంచి 13 వరకు జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పరిశీలకుడిగా చేర్యాల పట్టణం పెద్దమ్మగడ్డ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఎండి.రఫత్ ఉమర్ ఎంపికయ్యారు. తన ఎంపికకు సహకరించిన హ్యాండ్ బాల్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రావు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి రాంరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు పరిశీలకునిగా ఎన్నికైన రఫత్ ను చేర్యాల వ్యాయామ ఉపాధ్యాయులు శుభాకర్ రెడ్డి, ఎం.కొండయ్య, అరుణ, విశాల, కవితతోపాటు చేర్యాల స్పోర్ట్స్ అధ్యక్ష, కార్యదర్శులు అభినందించారు.

ఏడుగురు అభ్యర్థులు 8 నామినేషన్లు



నవతెలంగాణ-మెదక్

అసెంబ్లీ ఎన్నికలు 2023 ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఈ నెల 10వ తేదీతో నామినేషన్ల ప్రక్రియ ముగియనుండటంతో అభ్యర్థులకు మరో రెండు రోజులే అవకాశం ఉంది. మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో మెదక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అంబాదాస్ రాజేశ్వర్, నర్సాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శ్రీనివాసులు వ్యవహరిస్తున్నారు. బుధవారం మెదక్ జిల్లాలో ఏడుగురు అభ్యర్థులు ఎనిమిది సెట్ల నామినేషన్లను దాఖలయ్యాయని మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 3 నామినేషన్లు, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 5 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్వతంత్ర అభ్యరులుగా మెదక్ జిల్లా చేగుంట మండలం చిన్నశివనూర్ కు చెందిన అడ్ల కుమార్, టేక్మాల్ మండలం ఎలకుర్తి గ్రామానికి చెందిన పట్లోళ్ల బాపు రెడ్డిలు నామినేషన్లు దాఖలు చేశారు. భారత చైతన్య యువజన పార్టీ తరపున మెదక్ పట్టణానికి చెందిన వనపర్తి రోహిత్ నామినేషన్ వేయడం జరిగింది. అదేవిధంగా నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ముగ్గురు అభ్యర్థులు 4 నామినేషన్లు దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ గ్రామానికి చెందిన గాలి అనీల్ కుమార్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా 2 సెట్లు నామినేషన్లను వేశారు. శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన వాకిటి సునీతా రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మెదక్ జిల్లా మాసాయిపేట చెందిన ఆవుల రాజిరెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. నర్సాపూర్ కు చెందిన ఎర్రగొల్ల మురళీధర్ యాదవ్ బీజేపీ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు.

సిద్దిపేటలో.. 12 నామినేషన్లు..



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో బుధవారం 12 నామినేషన్లు దాఖ లు అయినట్లు రిటర్నింగ్ అధికారికి రమేష్ బాబు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కొండ ప్రశాంత్ రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ, బొమ్మల విజయ్ ఇండిపెండెంట్, గుమ్మడి శ్రీశైలం ఇండిపెండెంట్, బర్రె మల్లయ్య ఇండిపెండెంట్, గాధగొని చక్రధర్ గౌడ్ అఖిల్ భారతీయ హిందూ మహా సభ పార్టీ, మరో సెట్ స్వతంత్ర అభ్యర్థిగా, పూజాల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ నుండి, బయ్యారం కమలాకర్ రెడ్డి యుగ తులసి పార్టీ పార్టీ నుండి, కొలిమి మల్లేశం ఇండిపెండెంట్ అభ్యర్థిగా, చేన్నోజు రాజు ఇండిపెండెంట్ అభ్యర్థిగా, కర్రోల బాబు ధర్మ సమాజం పార్టీ నుండి నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. మొత్తం 21 నామినేషన్లు ఈరోజుకు వేసిన ఆయన తెలిపారు.

నేడు నామినేషన్ వేయనున్న మంత్రి హరీశ్ రావు

ఏడోసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు గురువారం ఉదయం 11:30 గంటలకు తన నామినేషన్ వేయనున్నట్లు సమాచారం. తన మద్దతు దారులతో ర్యాలీగా వచ్చి నామినేషన్లు వేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మంత్రి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ, భారీ బహిరంగ సభలను నిర్వహిస్తున్నారు.

ఆవుల రాజిరెడ్డి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డి భారీ ర్యాలీతో వచ్చి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి సీపీఐ నాయకులతో కలిసి పెద్ద చింతకుంట శివారు లోని జల హనుమాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. జల హనుమాన్ ఆలయంలో నామినేషన్ పత్రాలు దేవునికి సమర్పించి తిరిగి ర్యాలీగా నర్సాపూర్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం వరకు చేరుకున్నారు. ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు శేష సాయి రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఖాలేక్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాజా గౌడ్ హరీష్, సోము, హకీమ్, అల్తాఫ్, రియాజ్ అలీ, రామాగౌడ్, ఆనంద్ యాదవ్, హర్షవర్ధన్ గోవింద్, కిష్టయ్య ,వెంకటేశం, మల్లేశం గౌడ్, సుదర్శన్ గౌడ్, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ఐదు నామినేషన్లు దాఖలు

నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. నర్సాపూర్ ఆర్వో కార్యాలయంలో బుధవారం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆర్వో శ్రీనివాసులు, డి ఏ ఓ సదానందం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున గాలి అనిల్ కుమార్ రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ అభ్యర్థి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి తరపున ఆమె సోదరుడు శ్రీనాథ్ రెడ్డి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఆవుల రాజిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ యాదవ్ తరపున ఆయన సతీమణి రాజమణి నామినేషన్ దాఖలు చేశారు నర్సాపూర్లో బుధవారం 5 నామినేషన్లు దాఖలు అయ్యాయని వారు తెలిపారు. ఇప్పటికీ నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి మొత్తం 7 నామినేషన్లు దాఖలు అయ్యాయని వారు వెల్లడించారు. ఈ నెల 10వ తారీఖు వరకు నామినేషన్ల గడువు ఉంటుందని ఆర్వో శ్రీనివాసులు, డిఏఓ సదానందం, తెలిపారు.

'చేర్యాల'ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- **బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చేర్యాల పట్టణంలోని పలు వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూతాను నాన్ లోకల్ అని ఎన్నికల్లో నాతో తలపడడం చేతగాని వ్యక్తులు కొందరు మాట్లాడుతున్నారని, తాను ఈ ప్రాంతానికి చెందిన వాడినని లోకల్ నాన్ లోకల్ అని విమర్శించడం మానేసి జన గామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో నాతో పోటీ పడాలని సవాల్ విసిరారు. చేర్యాల పట్టణానికి కావలసినన్ని డబల్ బెడ్రూం ఇండ్లు కూడా సీఎం కేసీఆర్ తో మాట్లాడి విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన చేర్యాల మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ పార్టీ మారుతాడనే సమాచారంతో శ్రీధర్ ఇంటికి రాజేశ్వర్ రెడ్డి వెళ్లి బుజ్జగించడంతో శ్రీధర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు సతీష్, చంటి, నరేందర్,పార్టీ రాష్ట్ర నాయకులు ము స్త్యాల బాల నరసయ్య, జల్లి సిద్ధయ్య, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, తాడం రంజి త, పెడతల ఎల్లారెడ్డి, శివ గారి అంజయ్య, గూ డూరు బాలరాజు, జింకల పర్వతాలు, పచ్చిడ్ల సాయి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల కులస్తుల సంక్షేమానికి ప్రాధాన్యత



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ లోని మాయ గార్డెన్ లో ఎరుకల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు కులవృత్తులను విస్మరించాయని ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల వృత్తుల పై ఆధారపడి జీవించే వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వివరించారు. ఎరుకల కులస్తులకు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పందుల పెంపకానికి నిధులను కేటాయించిందని, కులస్తులు సొసైటీగా ఏర్పడి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ ఫలాలు అందరికి అందుతాయని, మరోసారి ఆడబిడ్డగా ఆశీర్వదించి తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్షపతి, జిల్లా, మండలాల ఎరుకల సంఘం అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో యువత కీలకపాత్ర వహించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



నాడు తెలంగాణ ఉద్యమంలో నేడు బంగారు తెలంగాణ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీకి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతి విజయంలో యువత భాగస్వామ్యం కీలకమని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయానికి సైనికులు వలే కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, గూడెం సంతోష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ హుస్నాబాద్ మున్సిపాలిటీ నుంచి భారీ ర్యాలీగా గాంధీ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా హుస్నాబాద్ ఐఓసి కార్యాలయానికి చేరుకొని హుస్నాబాద్ ఆర్డిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెనిషాలోమ్ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసిఆర్ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టే పెట్టి అభివృద్ధి నిరోధకులుగా మారారన్నారు. అభివృద్ధి కాముకుడు, నిత్యం ప్రజల శ్రేయస్సుకై తపించే నాయకుడు సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజలందరూ అభివృద్ధిని చూసి మరొకసారి ఆశీర్వదించాలని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి భారీగా హాజరైన గులాబీ శ్రేణులు, మహిళలు యువకులు, ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

నామినేషన్ దాఖలు చేసిన పొన్నం ప్రభాకర్..

హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ బుధవారం హుస్నాబాద్ ఆర్వో కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకటరెడ్డి, అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి లతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.



సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-గజ్వేల్



మ్యానిఫెస్టోలో చెప్పినవి కాకుండా చెప్పనివి కూడా ప్రజల బాగుకోసం ఆలోచిస్తూ వాటిని అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమేనని గజ్వేల్ మండలము బంగ్లా వేంకటపూర్ గ్రామంలో బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు బెండే మధు అన్నారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పీటిసి మల్లేశం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, సమన్వయ సమితి సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, పందారి రవీందర్ రావు, దయాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న మల్లయ్య, రఘుపతి రెడ్డి, సర్పంచ్ బాపిరెడ్డి, నాయకులు రమేష్ గౌడ్జ్, బురన్, సాజిద్, బాలమని, సత్తిరెడ్డి, రవీందర్ గౌడ్, నరేష్ పాల్గొన్నారు.

మీకు తెలుసా !

మూడు కుటుంబాల పాలన



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్‌లో మొట్టమొదటిసారి జరిగిన ఎన్నికల్లో 1952లో అప్పారావుషెట్కార్ విజయం సాధించారు. 1957లో మళ్లీ అప్పారావుషెట్కార్ విజయం సాధించారు. 1962లో అప్పారావుషెట్కార్‌పై రామచందర్‌రావు దేశ్పాండే స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. 1952 నుంచి ఇప్పటివరకు మూడు కుటుంబాలే ఈ నియోజకవర్గంలో ఆధిపత్యం చెలాయించాయి. 1962లో స్వతంత్ర అభ్యర్థి రామచందర్‌రావు దేశ్పాండే ఒక పర్యాయం విజయం సాధించారు. మిగిలిన అన్ని పర్యాయాలు ఆ మూడు కుటుంబాల నాయకులే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 1962లో రామచందర్‌రావు దేశ్‌పాండే స్వతంత్ర అభ్యర్థికి 14,287 ఓట్లు, అప్పారావు షెట్కార్‌కు 12,078 ఓట్లు వచ్చాయి. రామచందర్‌రావు దేశ్ పాండే 2209 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ నియోజకవర్గంలో వరుసగా మూడు పర్యాయాలు ఎవ్వరూ గెలవలేదు. 1989, 1999, 2009, 2014లో ఎమ్మెల్యేగా కిష్టారెడ్డి గెలిచారు. 1952, 1957లో అప్పారావు షెట్కార్, 1967, 1978, 1985లో శివరావు షెట్కార్, 2004లో ఒకసారి సురేష్ షెట్కార్ ఇక్కడి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. 1972, 1983లో మహారెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రజలు మద్దతునిచ్చారు. 1994లో మహా రెడ్డి విజయపాల్‌రెడ్డిని గెలిపించారు. 2016 ఉప ఎన్నికలో, 2018లో మహా రెడ్డి భూపాల్ రెడ్డికి ప్రజలు మద్దతు ఇచ్చారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దుబ్బాకరూరల్



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. బుధవారం మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన 50 మంది సర్పంచ్ పర్శా రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కపల్లి మహేందర్ ఆధ్వర్యంలో దుబ్బాక ఎన్నికల పరిశీలకులు యేల్లు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ రామవరం మాధవి సమక్షంలో బీజేపీ పార్టీ నుంచి రోహిత్, విష్ణు, కార్తిక్,అజయ్, చింటూ, శ్రీకాంత్, నవీన్, రాజు, షర్ఫుద్దీన్, ఆంజనేయులు, బాబు, తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య, సత్తి రెడ్డి, బొమ్మ మల్లయ్య, మండల బాలయ్య, మూర్తి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పల్లా సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వంగపల్లి శివారు ఉప్పరోనిగడ్డ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రేబర్తి పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, మండల నాయకులు డాకూరి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు రామస్వామి, మేకల రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ముక్తర్ అహ్మద్, తాజ్ మహమ్మద్, ఉపసర్పంచ్ ఆరిఫ్, నాయకులు ఎండి నయ్యర్, ఎండి మోజంలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కామిడి జీవన్ రెడ్డి, మ్యాక మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు మహమ్మద్ షౌకత్ అలీల ఆధ్వర్యంలో బుధవారం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సలాక్ పూర్ ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, రేబర్తి పిఎసిఎస్ మాజీ చైర్మన్‌రమేష్ రెడ్డి, రాజు, ముంతాజ్, నవీద్,మహేందర్,రాములు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడి అంత్యక్రియల్లో పాల్గొన్న జడ్పిటిసి



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బుచ్చల మహేందర్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి పరామర్శించారు. బుచ్చల మహేందర్ అంత్యక్రియల్లో మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఉన్నారు.

గజ్వేల్‌కి తరలివెళ్లిన రజక నాయకులు

నవతెలంగాణ-మర్కుక్



గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం ముఖ్య నాయకుల సమావేశం ప్రజ్ఞాపూర్‌లోని ప్రజ్ఞా గార్డెన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మర్కుక్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన రజక ముఖ్య నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన వారిలో మర్కుక్ రజక సంఘం అధ్యక్షులు తులసి కరుణాకర్, పాపోల్ల రాజు, కర్రోల్ల నవీన్, బాబు, వంశీ, గణేష్, బాలరాజు, అశోక్ సంపత్, ప్రవీణ్, కర్రోల్ల కర్ణాకర్, చింటూ, పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ అబ్జర్వర్‌ను కలిసిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

సిద్ధిపేట జిల్లా పోలీస్ అబ్జర్వర్ సోనం టెన్సింగ్ భూటియా బుధవారం సిద్దిపేట హరిత మినరల్ హెూటల్‌కు చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే.పాటిల్ మర్యాదపూర్వకంగా భూటియాను కలిసి పుష్పగుచ్చం అందించారు. జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహణ సందర్భంగా పోలీస్ శాఖ ద్వారా చేపట్టిన కార్యక్రమాల వివరాలను వివరించారు.

ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శిగా అరుణ్‌కుమార్



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన పిట్టు అరుణ్ కుమార్ నూతన ఎన్ఎస్ యూఐ నూతన జిల్లా కార్యదర్శిగా నియమాకమయ్యారు. బుధవారం ఎన్ఎస్ యూఐ రాష్ట్రాధ్యక్షులు బల్మూరి వెంకట్ నర్సింగ రావు ఆయా జిల్లాల కార్యదర్శుల జాబితాను ప్రకటించారు. తన నియమాకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ, అజ్మత్, జిల్లా, మండల నాయకులకు అరుణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

సిద్దిపేటలో కాంగ్రెస్ విజయం ఖాయం



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హరికృష్ణ

నవతెలంగాణ-సిద్ది పేట

సిద్ధిపేటలో కాంగ్రెస్ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హరికృష్ణ అన్నారు. బుధవారం ముస్తాబాద్ చౌరస్తా నుంచి వివిధ వీధుల మీదుగా రిటర్నింగ్ కార్యాలయం వరకు కాంగ్రెస్ అభ్యర్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండో సెట్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు మండలాల నుంచి, సిద్ది పేట పట్టణం నుంచి ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి తన నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారన్నారు. ఏఐసీసీ అబ్జర్వర్ ధనుంజయ్, కాంగ్రెస్ నాయకులు అతు, బొమ్మల యాదగిరి, మీసం నాగరాజు, మహేందర్ రావు, రామచంద్రం, రాములు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దేశం అదోగతి



తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే దేశం అధోగతి పాలవుతుందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో కేసీఆర్ గెలుపు కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోట మైసమ్మ నుంచి ఇంద్ర పార్క్ అంబేద్కర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో బీజేపీ ఊసులేదని ఇతర ప్రాంతాల నుంచి తరలించి బీజేపీ నామినేషన్ పత్రం వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్ తో పాటు కౌన్సి సభ్యులు ప్రచార సభలో పాల్గొన్నారు. కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, అర్చన శివకుమార్, శ్యామల మల్లేష్ యాదవ్, రజిత గౌడ్, కూరాకుల శ్రీనివాస్, మామిడి విద్య రాణి శ్రీధర్, రహీముద్దీన్, గంగిశెట్టి చందన రవీందర్, అత్తిలి శ్రీనివాస్, సహిన సమీర్, అల్వాల బాలేష్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, లక్ష్మి కిషన్ రెడ్డి, గుంటుకు శిరీష రాజు, గోపాల్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.

సీఎం కేసీఆర్‌ను విశ్వసించడం లేదు



నవతెలంగాణ-వర్గల్

గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్‌ను విశ్వసించడం లేదని కాంగ్రెస్ అభ్యర్థి తూకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు . బుధవారం వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో నర్సారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ మొదటిసారి ఎన్నికైన సందర్భంగా పట్టణంలోని నిరుపేదలకు 5 వేల ఇండ్లు నిర్మించి ఇస్తానని చెప్పి నేటికీ ఆ హామీ అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, నేతలు మల్లారెడ్డి, ప్రవీణ్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మహేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, పుల్లయ్య యాదవ్, గణేష్, నందు పాల్గొన్నారు .

రిమ్మనగూడ యువకులు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సీఎం కేసీఆర్ తెలంగాణలో చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడలో వంద మంది యువకులు బీఆర్ఎస్ చేరారు. వారందరికీ బీఆర్ఎస్ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం సీఎం కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నాంన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, పండరి రవీందర్రావు, నాయకులు బొల్లారం ఎల్లయ్య భీమప్ప పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్ముకోవాలని ఎంపీడీవో శ్రీధర్ సూచించారు. బుధవారం మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో బండారుపల్లి, ఎల్లారెడ్డిపేట,తొగుట, జప్తి లింగారెడ్డిపల్లి గ్రామాలలో ఏపీఎం మగ్దం హాలితో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలన్నారు. రైతులు ధాన్యం తీసుకు వచ్చే ముందు తూర్పారబట్టి, అరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఏపీఓ కిషన్, సీసీలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులు దళాలను నమ్మి మోసపోవద్దని ఏపిఎం కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మిరుదొడ్డి అక్బర్ పేట మండలంలోని జంగాపల్లి అందే గ్రామాల్లో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు



గ్రామంలోనే కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ద్వారా ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం నియమించిన ఏ గ్రేడ్ ధాన్యం 2203 రూపాయలు, బి గ్రేడ్ కామన్ రకం 2183 రూపాయలను ప్రభుత్వం నిర్ణయం జరిగిందన్నారు. సీసీలు బాలరాజు, భాస్కర్, సిబ్బంది సిద్ధి రాములు, బుజ్జమ్మ రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీకాంత్



నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా సంఘాల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి శ్రీకాంత్‌ను ఎన్నికల బరిలో నిలుపుతున్నట్లు వివిధ విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు ప్రకటించారు. బుధవారం సిద్దిపేట అంబెద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశం లో విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా సంఘాల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను కోట్లాది రూపాయల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా తీవ్రంగా మోసం చేసిందన్నారు. ఇఫ్టు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతా భూమేశ్వర్, డిబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీం శేఖర్, న్యాయవాదులు విజయ్, రాజ్ కుమార్, పునేందర్, పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, విద్యానాథ్, నిరుద్యోగులు శివ, రాజు, జనార్ధన్, విద్యార్థి సందీప్, సంఘం నేతలు అగస్టిన్, సాయి కార్తీక్, వెంకట్,వంశీ, అభిషేక్, తిరుపతి పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మండల పరిధిలోని మర్రికుంట, తిమ్మాపూర్, హబ్సిపూర్ గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం నిర్వహించారు. ఈ సంధ్భంగా దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్ రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అస్క రవి, తిమ్మాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయమని, కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమన్నారు. మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి అబ్బుల రాజలింగం గౌడ్, పండరి రాజ లక్ష్మణరావు, తీపి రెడ్డి మహేష్ రెడ్డి, కోమటి రజినీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

టీపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

ఉద్యోగ ఉపాధ్యాయులకు రావల్సిన పెండింగ్ బిల్లులను, డి.ఏలను వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం తొగుట మండలం శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యా యుల బదిలీలు-పదోన్నతుల ప్రక్రియ అర్థాంతరంగా ఆగడం దుర దృష్టకరమని, ఎంతో మంది ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీల కొరకు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల అలసత్వం వల్ల కొందరు ఉపాధ్యాయుల అత్యాశ, అత్యుత్సహం వల్ల తీరని నష్టం జరిగిందని మండిపడ్డారు. టెట్ మినహాయించి ప్రమోషన్స్ కల్పించాలని, కనీసం బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే విడుదల



చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండలం అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ బాల్ రాజు, మండల ఉపాధ్యక్షులు ఆర్ రమేష్, మోహన్, ఉపాధ్యాయులు భగవాన్, శ్రీనివాస్, భాస్కర్, అన్నపూర్ణ, అనురాధ, కవిత పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం



నవ తెలంగాణ-రాయపోల్

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమేనని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నర్సింగరావు, తులసీదాస్, మెట్టయ్య, వసుందరలకు పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేశాసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు వారి సర్వీసులో అనేక ప్రాంతాలలో పని చేయాల్సి వస్తుందని, దానిలో భాగంగానే ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో ఉపాధ్యాయులు బదిలీ కావడం జరిగిందన్నారు. వడ్డేపల్లి పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు చంద్ర శేఖర్, టీపిటీఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, పాఠశాలల ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, వరప్రసాద్, శ్రీనివాస్, రజిని తదితరులు పాల్గొన్నారు.

వివాహనికి పుస్తెమట్టెలు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని గణేష్ పల్లి గ్రామానికి చెందిన పుట్ట సత్తయ్య సుగుణ కుమార్తె వివాహానికి మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి యెంబరి ఎమ్మరి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు పుస్తె మెట్టలు, రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, ఎంపీటీసి గోలి నరేందర్, ఉప సర్పంచ్ మహేష్ ,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు నర్సింలు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రామరాజు, నర్సింలు, అయ్యలం యువకులు శరత్, తిరుపతి తదితరులున్నారు.

హామీలు అమలు చేయని బీఆర్ఎస్‌ను ఓడించాలి

నవతెలంగాణ-చేర్యాల

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని బీఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ హమీలు అమలు చేయని బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలన్నారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని, ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని నోటిఫికేషన్లు వేసి పేపర్ లీకులు చేశారని,



ప్రాజెక్టులు కడితే పిల్లర్లు కుంగిపోతున్నాయని ఇది ప్రభుత్వ అసమర్థత పాలనకు నిదర్శనమన్నారు. ఈసమావేశంలో ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, సీనియర్ నాయకుడు పోలోజు నర్సయ్య పాల్గొన్నారు.

ప్రచారంలో బాలలను ఉపయోగించుకోవద్దు

నవతెలంగాణ-గజ్వేల్ : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో బాలలను ఉపయోగించుకోవద్దని బాలల హక్కుల కార్యకర్త దేశబోయిని నర్సింహులు విజ్ఞప్తి చేశారు. పిల్లలతో ఎన్నికల ప్రచారాలలో ర్యాలీలలో తిరగడం వల్ల బాలలు చెడు అలవాట్లకు అలవాటు పడతారన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నామినేషన్



నవతెలంగాణ-సిద్దిపేట : అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని కొట్టివేయడం జరిగిందనీ, అయినా బీజేపీ ప్రభుత్వం 11న ఎస్సీ వర్గీకరణ సభ నిర్వహిస్తుందని దీన్ని పూర్తిగా ఖండిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో నామినేషన్ వేసినట్టు ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మల విజయ్ తెలిపారు. బుధవారం సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. మాల మహానాడుజిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్ మాట్లాడుతూ త్వరలో ఇంటింటా తిరిగి మాల అభ్యర్థిని గెలిపించుకోవాలని ప్రచారం కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు కార్యకర్తలు, పాల్గొన్నారు.

నామినేషనర్ల పర్వం..



అందోల్‌లో చంటి క్రాంతి కిరణ్..

నవతెలంగాణ-జోగిపేట

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చంటి క్రాంతి కిరణ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆత్మ గౌరవానికి, అహంకారానికి మధ్య పోరు జరుగుతోందన్నారు. అంతిమంగా ఆత్మగౌరవమే గెలుస్తుందని నమ్ముతున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను రూ.50 నుంచి రూ.60 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ప్రతీ సంక్షేమ పథకాన్ని అందోల్ నియోజకవర్గం సక్రమంగా అమలు చేశామన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌ను మరోమారు కోరుకుంటున్నారని.. తప్పకుండా రెండోసారి ఇక్కడ తనదే విజయం అంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ బిక్షపతి, మాజీ డెసిసీబీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, రేణుకా ఎల్లమ్మ ఎత్తిపోతల ప్రాజెక్ట్ చైర్మన్ లింగన్న, అల్లాదుర్గం ఎంపీపీ అనిల్ రెడ్డి పాల్గొన్నారు. కాగా రెండోసెట్‌ను రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్, కాశీనాథ్, వీరభద్రరావు, సాయికుమార్‌లు సమర్పించారు.



ఖేడ్‌లో మహారెడ్డి భూపాల్‌రెడ్డి..

వేలాదిగా తరలివచ్చిన గులాబీ దళం

రెహమాన్ ఫంక్షన్ హాల్ నుంచి ఆర్డీఓ ఆఫీస్ వరకు మహా ర్యాలీ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం నామినేషన్ వేశారు. ఈ నేపథ్యంలో ముందుగా రెహమాన్ ఫంక్షన్ హాల్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఒక గంట పాటు జరిగిన ఈ ర్యాలీలో భూపాల్ రెడ్డి, ఆయన కూతురు శ్రియారెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ వెళ్లారు. వేలాది మంది కార్యకర్తలు డప్పు చప్పుళ్లతో శివాజీ చౌక్ నుంచి బసవేశ్వర చౌక్ వరకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నారాయణఖేడ్ అన్ని రకాల అభివృద్ధి చేశానని.. ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని.. అందుకు బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రుబ్బిన నజీబ్, బీఆర్ఎస్ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరయ్యారు.

అందోల్‌లో నలుగురు నామినేషన్లు

నవతెలంగాణ-జోగిపేట



అందోలు నియోజకవర్గ శాసనసభ స్థానానికి ఇప్పటివరకు నలుగురు నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వేర్వేరుగా రెండు సెట్లు, బీఎస్పీ తరఫున అభ్యర్థి ముప్పారం ప్రకాశం, ఇండిపెండెంట్‌లు పొట్టి గళ్ళ మోహన్, గైని కృష్ణ, పవన్‌లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాండుకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

జహీరాబాద్‌లో ఇప్పటివరకు 10 నామినేషన్లు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటివరకు (బుధవారం నాటికి) 10 నామినేషన్లు దాఖలు అయినట్టు అబ్జర్వర్ వెంకారెడ్డి తెలిపారు. కాగా బుధవారం బీఎస్పీ అభ్యర్థి జంగం గోపి, స్వతంత్ర అభ్యర్థిగా ఆశప్ప, శివ శంకర్, సజ్జాపుర్ రమేష్‌లు నామినేషన్ వేశారు.





బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, యువకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారిని గులాబీ కండువాలతో ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా అభివృద్ధి సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. జిఎంఆర్ నవరత్నాల కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు యువకుల బృందం బీఆర్ఎస్‌లో చేరడం సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు గోని సత్యనారాయణ, మణిదీప్, ఎర్రవల్లి భాస్కర్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి జిన్నారం గ్రామ కమిటీ అధ్యక్షులు గోపగోని శ్రీనివాస్ గౌడ్ నిఖిల్ గౌడ్ షాడో రాము తదితరులు పాల్గొన్నారు.

మహిపాల్ రెడ్డి మద్దతుగా గడపగడపకు ప్రచారం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

పటాన్చెరువు ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా బొల్లారం మున్సి పాల్టీలో బీఆర్ఎస్ శ్రేణులు బుధ వారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాల్టీలోని గాంధీనగర్, బీరప్ప బస్తీ, శ్రీరామ్ నగర్‌లలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాలను ఓటర్లకు వివరించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమంత్ రెడ్డి, కౌన్సిల్లర్లు వి.నిహారిక, గోపాలమ్మ, చంద్రయ్య , స్థానిక నాయకులు యాది రెడ్డి, లక్ష్మా రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, బీఆర్‌టీయూ నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొల్లారంలోని వైయస్సార్ కాలనీ, కేబీఆర్ కాలనీల్లో జిన్నా రం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఇంటింటికి కేసీఆ ర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గూడెం మహిపాల్ రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తంచే శారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేణుపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బీరప్ప యాదవ్, రాధ పరుశురాం, సతీష్, రత్నం, పుండరీకం, ప్రభునాయక్, శ్రీకాంత్ యాదవ్, సాయి కిరణ్ రెడ్డి, శేషారెడ్డి, విజయ్ రెడ్డి, సింహాచలం,శారద పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు..

ప్రగతికి ప్రతీకగా పటాన్‌చెరు నియోజకవర్గం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రజల మనిషి మహిపాల్‌రెడ్డి : కాసాని జ్ఞానేశ్వర్
- అభివృద్ధిని కొనసాగిద్దాం.. సంక్షేమాన్ని ఆశీర్వదిద్దాం : మండలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచిన పటాన్ చెరు నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో ప్రగతికి ప్రతీకగా తీర్చి దిద్దామని పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణం లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ నియోజకవ ర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి, నాయకులు మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే 20 రోజులు ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి పదేళ్ల ప్రగతిని వివరించి.. కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నేడు(గురువారం) ఉదయం 11

నేడే మహిపాల్‌రెడ్డి నామినేషన్..

గంటలకు రుద్రారం గణేష్ గడ్డ దేవాలయంలో పూజలు నిర్వహించి నామినేషన్ వేయబోతున్నట్లు తెలిపారు. మతం పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ నాయకులు వాళ్ళ రాజకీయ జీవితంలో ఏనాడైనా ఒక గుడికి సున్నం వేశారా అని ప్రశ్నించారు. రంగురంగుల కరపత్రాలతో, మోసపూరిత హామీలతో మేనిఫెస్టోను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా మేనిఫెస్టోలోని హామీలను అమలు చేశారా అని ప్రశ్నించారు. ఓటు అడిగే నైతిక హక్కు కేవలం బీఆర్ఎస్‌కే ఉందన్నారు. అభివృద్ధిని చూసి.. ఎన్నికల ప్రచారం ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఏకగ్రీవ మద్దతు అందిస్తూ బీఆర్ఎస్‌ను నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారన్నారు. శాసన మండలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అటు రాష్ట్రంలో ఇటు పటాన్‌చెరు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల పరిగెత్తుతున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని గత 40



ఏండ్లుగా చూస్తున్నానని.. నిరంతరం ప్రజల కోసం కష్టించే మనస్తత్వం ఆయనది అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తాను బీఆర్ఎస్‌లో చేరానన్నారు. మహిపాల్ రెడ్డి విజయం ఎప్పుడో ఖరారు అయిందని.. మెజార్టీయే మిగిలిందన్నారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గం మొత్తం బీఆర్ఎస్ వెన్నంటే ఉందన్నారు. అనంతరం బొల్లారం, పటాన్‌చెరు డివిజన్ సంబంధించిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్‌ను గెలిపించండి



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజా సంక్షేమానికి, అభి వృద్ధికి కాంగ్రెస పార్టీనే గెలిపిం చాలని ఆ పార్టీ జహీరాబాద్ ఎమ్మె ల్యే అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని హమాలీ కాలనీలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వీధుల గుండా ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడి ఇండ్లకు ఇంటి నెంబర్‌లు కూడా ఇవ్వలేని ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతీ ఇంటికి నెంబర్‌లు కేటాయిస్తామ న్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.

పోచారం కార్యదర్శి సస్పెండ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు ఆపడంలో విఫలం చెందిన పోచారం పంచాయతీ కార్యదర్శి సంగీతను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ బుధవారం సస్పెండ్ చేశారు. పోచారం శివారులో గల సర్వేనెంబర్ 62లోని ప్రభుత్వ భూమిలో ఉన్న చిన్నవాగు, బఫర్ జోన్ లో జరిగిన అక్రమ నిర్మాణాలను ఇప్పటికే జిల్లా అధికారులు కూల్చివేశారు. చిన్నవాగు, బఫర్‌జో న్‌లో హద్దులు నిర్ణయించాలని ఆర్డీవో, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మిగిలిన నిర్మాణా లకు నోటీసులు ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే మాణిక్‌రావు గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-కోహీర్

జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును మరోసారి ఎమ్మెల్యేగా గెలుపించుకునేందుకు కృషి చేయాలని హజ్ కమిటీ చైర్మెన్ సలీం సాబ్, టీఎస్ఐడీసీ చైర్మెన్ మహ్మద్ తన్వీర్ అన్నారు. మండల కేంద్రమైన కోహీర్‌లోని ఎస్ఎస్ పంక్షన్ హాల్‌లో బుధవారం మైనార్టీలు సమావేశాన్ని నిర్వహించి బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ



సర్పంచ్ కలీం ఉ మార్ అహ్మద్ టౌన్ ప్రెసిడెంట్ వాయిద్ రామకృష్ణారెడ్డి శే కు జవిద్ సాలె బాబా, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న కార్మికుడు మృతి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తికి చెందిన అభయ్ సింగ్(42) గత 20 ఏండ్లుగా హార్టెక్స్ కంపెనీలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మూడు నెలల క్రితం హార్టెక్స్ కంపెనీ తాత్కాలికంగా బంద్ కావడంతో.. వేరే కంపెనీకి వెళ్లి పనిలో చేరాడు. ఈ క్రమంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో.. కోమాలోకి వెళ్లాడు. దాంతో ఆ కంపెనీ ఇప్పటివరకు చికిత్సను అందిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో పరిస్థితి విరమించి.. మంగళవారం అతడు మృతి చెందాడు. విషయం తెల్సుకున్న కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి.. కంపెనీ యజమానితో చర్చలు జరపగా.. యాజమాన్యం కొంత సమయం ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. కాగా మృతుని కుటుంబానికి ఆనంద్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.



నామినేషన్ దాఖలు చేసిన గాలి అనిల్ కుమార్

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్ ఆశించి నిరాశ చెంది రెబల్ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. అంతకుముందు నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా బస్టాండ్ రోడ్డు నుంచి ఆర్డిఓ కార్యాలయం చేరుకున్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్వో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం దాఖలు చేశారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, సోమన్న గారి రవీందర్ రెడ్డి, మల్లేశం, అశోక్ ఉదయ్ కుమార్ ,నర్సింగరావు, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, అశోక్ గౌడ్ ,భరత్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలతో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణను భారీ మెజార్టీతో గెలుపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆరుపథకాలను ఇంటి ఇంటికీ చేరుస్తూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెలికాని యాదగిరి యాదవ్, అనరాజు నాగరాజు, క్రిష్ణ,శ్రీనివాస్, బాగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు సాయి భగవాన్ కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీకి చెందిన యువకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజు, కల్పన ఉపేందర్ రెడ్డి, కవిత శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ చైర్మెన్ తులసి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రాములు, యునుస్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సదాశివపేట

పట్టణంలోని ఫయాజ్ నగర్, రహమత్ నగర్‌లో మైనార్టీ అధ్యక్షులు చోటు భాయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారు చేపట్ట బోయే 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. జగ్గారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారా యణ, కడాల అంజి, మైనారిటీ నాయకులు మహమ్మద్, సోహిల్, ఆలిం,సోయబ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యవకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-కొండాపూర్


(ఫైల్)

కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముందేనిపల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సంపత్ కుమార్(23) తన 11 నెలల కుమారుడి పురుడు కోసం కుటుంబంతో కలిసి ఇటీవలే అత్తగారింటికి వెళ్లాడు.అక్కడ ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు.. బుధవారం తన ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత చేసుకున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో..

తెలంగాణకు తీవ్ర నష్టం



- మన ప్రాంతాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి
- మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ
- ముగ్గురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లోకి చేరిక



నవతెలంగాణ-జోగిపేట

బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని.. మన ప్రాంతాన్ని కాపాడుకోవాలంటే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, సీడబ్ల్యూసీ మెంబర్ దామోదర రాజనర్సింహ అన్నారు. జోగిపేట క్లాక్ టవర్ వద్ద మున్సిపల్ 12, 14, 20 వార్డుల బీఆర్ఎస్ కౌన్సిలర్లు కోరబోయిన నాగరాజు, పైతర గారి దుర్గేష్, రామావత్ చంద్ర నాయక్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మమ్మ భూమయ్య, లక్ష్మీ లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్, ఉద్యమ నాయకుడు అనిల్ రాజ్ లతోపాటు పలువురు వారి అనుచరులు బుధవారం రాత్రి కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి దామోదర ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాంతం అభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ 60 ఏళ్ల కల సాకారం కాలేదన్నారు. నీళ్లు నిధులు నియామకాలను కేసీఆర్ విస్మరించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. సింగూరు జలాలు అందోల్ చెరువులోకి నింపిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. తన తండ్రి రాజనర్సింహ హయాంలో హైదరాబాదులో హౌసింగ్ బోర్డ్ కాలనీ నిర్మిస్తే, జోగిపేటలో కూడా హౌసింగ్ బోర్డు కాలనీ తెచ్చిన చరిత్ర ఉన్నదన్నారు. ప్రజలందరూ చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం దామోదరాజ నరసింహులు గజమాలతో, శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, శంకర్, సురేష్, హరికృష్ణ గౌడ్, వెంకటేశం, ప్రవీణ్, ప్రదీప్ గౌడ్, శరత్ బాబు, రామకృష్ణ, కృష్ణ, మధు, రాజు, శ్రీధర్, రాజశేఖర్, భాస్కర్, నర్సింలు, ఆనంద్, శంకర్ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడే దామోదర్ రాజనర్సింహ నామినేషన్



నవతెలంగాణ-పుల్కల్

మాజీ డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర రాజనర్సింహ నేడు (గురువారం) నామినేషన్ వేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ప్రతీ మండలం నుంచి సుమారు పదివేల మంది రానున్నారని.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ప్రతీ గ్రామం నుంచి వేల సంఖ్యలో ప్రజలు హాజరు కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి అధికార పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేయించడం సిగ్గుచేటన్నారు. ఎన్ని కుట్రలు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.



కార్యకర్తల అభిప్రాయంతో ముందుకెళ్తా

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేసి.. వారి అభిప్రాయానికి అనుగుణంగా ముందుకెళ్తానని పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మహా ఫంక్షన్‌హాల్‌లో సంజీవరెడ్డి అభిమానుల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రైతు, నిరుద్యోగ, ప్రజా సమస్యల పరిష్కారానికి తాను పోరాటం చేసినప్పుడు.. కార్యకర్తలు, అభిమానులు అండదండగా ఉన్నారని వారికి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. కీ.శే కిష్టారెడ్డి సేవలు ఆదర్శప్రాయమని.. ఆయన సేవలను కొనసాగించడానికి రాజకీయాల్లోకి వచ్చిన ట్టు తెలిపారు. ఏ పదవినీ తాను ఆశించలేదని.. అన్ని రకాల సౌకర్యాలు వదులుకొని కిష్టారెడ్డిగా అభిమానుల కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. కార్యకర్తలకు ఎప్పటికీ వెన్నంటి ఉంటానని.. వారి అభిప్రాయంతో ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వినోద్ పటేల్, కృష్ణ, సంఘన్న, విజయ్‌కుమార్ పెంటన్న, పిఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నైపుణ్యం ఉంటే కోరుకున్న ఉద్యోగాన్ని పొందొచ్చు'

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజురోజుకూ నూతన సాంకేతికతలు వస్తున్నాయని, మారుతున్న పరిజ్ఞానంపై పట్టు సాధించి.. తగిన నైపుణ్యాలను అలవరచుకుంటే కోరుకున్న ఉద్యోగం పొందొచ్చని గీతం పూర్వ విద్యార్థి, అమెరికా (ఫ్లోరిడా)లోని అమెజాన్ రోబోటిక్స్ లో పనిచేస్తున్న సురావ్ అనూజ్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవి ద్యాలయం హైదరాబాద్‌లోని బీటెక్ చివరి ఏడాది విద్యార్థులతో బుధవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. బీటెక్ పూర్తి చేస్తూనే ప్రాంగణ నియామకాలపై దృష్టి సారించి, అత్యుత్తమ నైపుణ్యాలతో కోరుకున్న ఉద్యోగాన్ని పొంది, కనీసం ఓ ఏడాది పాటు పనిచేయాలని అనూజ్ సలహా ఇచ్చారు. ఆ తరువాత వృత్తిలోనే కొనసాగడమా, లేదా ఉన్నత విద్య కోసం విదేశాలు వెళ్లడమా అనేది నిర్ణయించుకోవాలన్నారు. దీనివల్ల పని అనుభవంతో పాటు పరిశ్రమ పోకడలపై ఒక అవగాహన ఏర్పడుతుందని, ఆయా పరిస్థితులను బట్టి భవిష్యత్తుకు తగ్గ ప్రణాళికను రచించుకోవచ్చని అనూజ్ చెప్పారు. బీటెక్ పూర్త య్యాక ఏడాది పాటు వచ్చే అనుభవం, అవగాహనలతో అమెరి కాలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొంది మాస్టర్స్ పూర్తిచేయొచ్చన్నారు. అప్పుడు మనం కలలు కన్న గరిష్ఠ వార్షిక వేతనం పొందడం సులువని చెప్పారు. తాను గీతం ప్రాంగణ నియామకంలో ఎంపికై ఏటీ అండ్ టీలో ఏడాది పాటు పనిచేశానని, ఆ తరువాత ఉన్నత విద్యకోసం అమెరికా వెళ్లినట్టు తెలిపారు. తన ఎంఎస్ పూర్తవుతూనే ఉద్యోగం పొందానని, ప్రతి రెండేళ్లకో సారి మరింత ఉన్నత ఉద్యోగం కోసం ప్రయత్నించి విజయవంతమై మంచి వార్షిక వేతనాన్ని ఆర్జిస్తున్నట్టు అనూజ్ చెప్పారు. కంపెనీలు మారడం వల్ల నిరంతరం మారుతున్న నూతన సాంకేతికలపై పట్టు సాధించవచ్చన్నారు. గీతమ్ పలు విద్యార్థి క్లబ్బులు ఉన్నాయని, విద్యార్థుల అభిరుచిని బట్టి వాటిలో చేరి, సంపూర్ణ అవగాహన సాధించాలని అనూజ్ సూచించారు. గీతం విద్యార్థులకు తన వ్యక్తిగత అనుభవాలు, పరిశ్రమ పోకడలు, అనుకూలత యొక్క ప్రాముఖ్యతపై సమగ్ర అవగాహనను అందించారు. ఔత్సాహిక విద్యార్థుల కోసం తన సమయాన్ని వెచ్చించి, తగు జ్ఞానాన్ని ఉదారంగా అందజేసిన అనూజ్ గీతం విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ సీఎఫ్ఓ డాక్టర్ రమాకాంత్ బాల్ సురావ్ అనూజ్ స్వాగతించి, విద్యార్థులకు పరిచయం చేశారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి కనకారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-మద్దూరు

సీపీఎం పార్టీ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ కోరారు. ఈ సందర్భంగా దూల్మిట మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడే పార్టీ సీపీఎం పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధులు, సత్యనారాయణ, మల్లయ్య ప్రసాదు, కాసే రాములు, కనకయ్య, భాస్కర్ పాల్గొన్నారు.



మొదటిసారి గాంధీభవన్‌కు నీలం మధు

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి..
- ఏఐసీసీ పెద్దలతో సమావేశం
- టికెట్ కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపిన నీలం..



నవతెలంగాణ-పటాన్‌చెరు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్‌లో గల ఆయన నివాసానికి పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ బుధవారం వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి తొలిసారిగా గాంధీభవన్‌కు వెళ్లి.. ఏఐసిసి పెద్దలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తనకు పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షుడు, పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామన్నారు. నీలం మధు ముదిరాజ్‌నుని తమ భుజాలపై పెట్టుకుని గెలిపిస్తా మన్నారు. ఆయన వెంట తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పెద్దకంజర్ల మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు పట్టణ ఉపాధ్యక్షుడు శేఖర్, అమీన్పూర్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, నాయకులు అన్వర్ పటేల్ అబ్దుల్ ఖాదర్ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌడ సంఘానికి కుర్చీలు అందజేత



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన బుర్ర రాజుగౌడ్ భార్య బుర్ర పద్మ జ్ఞాపకార్థం కుర్చీలు అందించారు. రూ.10వేల విలువ గల 20 కుర్చీలను తన కుమారులు రజినీకర్ గౌడ్, నవీన్ గౌడ్‌లతో కలిసి బుధవారం గౌడకుల సంఘానికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సొసైటీ అధ్యక్షులు మల్లయ్య గౌడ్, సంఘ సభ్యులు సాయిలు గౌడ్, యాదగిరి గౌడ్, కృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, రామచంద్రం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, రంజిత్ గౌడ్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కాకి పోచవ్వ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న యువత బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేసినట్లు పోతరెడ్డి పేట గ్రామ యువత తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకి గణేష్, బండి సంతోష్ గౌడ్, దమ్మగౌని యాదగిరి గౌడ్, బొమ్మ బాబా గౌడ్, చెక్క నవీన్, ద్యావర మహేందర్, పాతూరి సాయి కిరణ్ గౌడ్, చాకలి రాజేష్, కమ్మరి గణప్రసాద్, చాకలి నిఖిల్, చింతల నితీష్ పాల్గొన్నారు.

ప్రభాకర్ రెడ్డి నామినేషన్ పత్రాలకు పూజలు



నవతెలంగాణ-తొగుట

కొనాయ పల్లి వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త మంజులతమ్మ ఆధ్వర్యంలో మండలంలోని కొనాయపల్లి వెంకటేశ్వరాలయంలో దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి నామినేషన్ పత్రాలకు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించామని వైస్ ఎంపీపీ తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులు గజ్వేల్‌కు భారీగా తరలి రావాలి



నవతెలంగాణ-జగదేవపూర్

గజ్వేల్‌లో ఈ నెల 9వ తేదిన కేసీఆర్ నామినేషన్ వేయనున్న సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు. కేసీఆర్ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాయమాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మొద్దు

గ్రామాల్లో చెఱకు శ్రీనివాస్ రెడ్డి ప్రచారం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



ఎన్నికల ముందు అసత్య ప్రచారాలు చేసి ఓట్లు దండుకునే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి దుబ్బాక ప్రజలు మరోసారి మోసపోవద్దని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండలం పోతారం, గంభీర్ పూర్, ఆరేపల్లే, చికోడ్ గ్రామాల్లో బుధవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడలి వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 2 సార్లు ఎంపీగా గెలిచిన కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఉప ఎన్నికల్లో కల్ల బొల్లి హామీలు చెప్పి ఎమ్మెల్యే గా గెలిచిన రఘునందన్ రావ్ ఈ దుబ్బాక నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2లక్షల రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.

దుబ్బాక గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయాలి

నవతెలంగాణ-తొగుట



అభివృద్ధి, సంక్షేమంలో దేశం లోనే ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని, దుబ్బాక గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయా లని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. మంగళవారం రాత్రి వేంకట్రావుపేట గ్రామం లో కొత్త ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా ఇంటింట ఎన్ని కల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి న మహాత్మాగాంధీ బాటలో ఆహింసా పోరాటంలో తెలంగాణ సాధించుకున్న చరిత్ర సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షు లు పులిగారి శివయ్య, సీనియర్ నాయకులు పాత్కుల వెంకటేశం, డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, సుతారి రాములు, ఈదుగళ్ళ పర్శరాములు, ఎంగలి రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ- సదాశివపేట

బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ క్యాంప్ ఆఫీస్ లో నిజాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జన్వారి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు బుచ్చయ్య, కొత్తగొల్ల ప్రభాకర్, నాగయ్య, అంజయ్య, ప్రభు, మాదమ్మ, ఉడుముల్ల మహేష్, ఉడుమల శ్రీనివాస్, మంగలి బాలరాజ్, అంజయ్య, వినయ్‌లకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, నిజాంపూర్ ఎంపీటీసీ మాధవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, మాజీ సర్పంచ్ కరుణాకర్, రాజశేఖర్ రెడ్డి, విట్టల్ రెడ్డి పాల్గొన్నారు.

యువతులసి పార్టీ అభ్యర్థిగా బయ్యారం కమలాకర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



నియోజకవర్గ యువతులసి పార్టీ అభ్యర్థిగా చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన యువకుడు బయ్యారం కమలాకర్ రెడ్డి బుధవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ, గోవును దైవముగా భావిస్తూ యుగతులసి పార్టీ బరిలో నిలుస్తుందన్నారు. ప్రజలందరూ తనను గెలిపిస్తారని నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

రజకులకు పెద్దపీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



రజకులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి మరువలేనిదని ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు బుధవారం గజ్వేల్ ప్రజ్ఞా గార్డెన్లో నియోజకవర్గ రజకసంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వం రజకులకు ఎంతో చేతనందించిందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మడుపు భూంరెడ్డి, ఉడెం కృష్ణారెడ్డి, రజక సంఘం నాయకులు దుర్గయ్య, శ్రీధర్, మెతుకు నర్సింలు, చంద్రయ్య, భిక్షపతి, సాయిబాబా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.